



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

గురువారం 27 నవంబర్ 2025


## సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే ...

# దళారుల అడ్డా....



-రైతులను మోసం చేస్తూ కొనుగోళ్లు

బినామీ రైతుల పేరిట సీసీఐకే విక్రయం

నిద్ర వస్తాలో సంబంధిత శాఖ అధికారులు

- విజిలెన్స్, టాస్క్ ఫోర్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేయకపోవడంతో దళారులు రెచ్చిపోతున్నారు.

**రేగోడు మేజర్ న్యూస్:**

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) కేంద్రాల్లో దళారులదే రాజ్యంగా నడుస్తోంది. పత్తి పంటకు దళారులే ధరను నిర్ణయించి సీసీఐ కేంద్రాల్లో బినామీ పేర్లతో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. రైతులకు ఒక ధర చెప్పి పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను దళారులు పొందుతున్నారు.ఒక్కో వాహనానికి దాదాపు రూ. 20 నుంచి రూ. 25వేల వరకు లాభం పొంది రైతులను ముంచుతున్నారు. ఈ ఏడాది రేగోడు మండలంలో 7వెయ్యిల305




మిగతా 2 లో..

## అక్రమార్కులు కట్టకు గండి కొట్టారు...అధికారులు మూశారు




మిగతా 2 లో..

**తూప్రాన్ మేజర్ న్యూస్.**

తూప్రాన్ పట్టణంలో అక్రమార్కులు మింగేసిన విలువైన అవుసుల కుంటకట్టకు విముక్తి లభించింది. మీడియాలో ఈ కుంటకట్ట కబ్జాపై వరుసగా వచ్చిన వార్తా కథనాలకు రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారులు స్పందించడంతో పాటు సర్రాఫ్ కుటుంబ సభ్యులు సైతం కట్టను తవ్వి రోడ్డేయడంపై పత్రికల్లో వచ్చిన వార్తల క్లిప్పింగుల ఆధారంగా అధికారులకు ఫిర్యాదులు చేసిన నేపద్యంలో అధికారులు బుధవారం జేసీబీ యంత్రం సహాయంతో తొలిచిన కట్టకు

# పల్లెల్లో నువ్వా-నేనా..?



## రియల్ ఎస్టేట్ బూస్ట్

## అభ్యర్థుల ఖర్చు ఆకాశమంత

**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటం తో కొండాపూర్ మండలం రాజకీయంగా కదలికలో మునిగిపోయింది. నేటి నుంచి మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరణ మొదలయ్యాయి. డిసెంబర్ 11న ఉదయం పోలింగ్, అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతోంది.

మిగతా 2 లో..

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

.పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని సూచించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని బుధవారం జిల్లా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయాల సముదాయం నుండి

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు

ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పాపన్నపేట, టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ



మిగతా 2 లో..

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం

మిగతా 9 లో..

# సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే ... దళారుల అడ్డా...



(మొదటి పేజీ తరువాయి..)

రైతులు,11వెయ్యిల36 ఎకరాల్లో పత్తి పంట సాగైంది. ఎకరాకు సుమారు10 నుండి 12 క్వింటాళ్ల మేర పత్తి దిగుబడి రావాల్సి ఉండగా, అధిక వర్షాల కారణంగా పంట దెబ్బతిని ఎకరాకు సుమారు 6 నుండి8 క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదు.రేగోడు మండలం లింగంపల్లిలో ఉన్న సీసీఐ కొనుగోలు కేంద్రం (జిన్నింగ్ మిల్) ఏర్పాటు చేసినపటి నుండి ఇప్పటి వరకు318 మంది రైతుల వద్ద నుంచి 5వెయ్యిల805క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి సునీల్ కుమార్ తెలిపారు.కాగా సీసీఐ కేంద్రాల వద్దనే దళారులు బహిరంగంగా పత్తిని కొనుగోలు చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.విజిలెన్స్, టాస్క్‌ఫోర్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడులు చేయకపోవడంతో దళారులు రెచ్చిపోతున్నారు. సీసీఐకి నేరుగా రైతులు పత్తిని తీసుకెళ్తే తేమ, తరుగు పేరిట కొర్రీలు పెట్టడం, అధికారులతో మాట్లాడేందుకు భాష రాకపోవడంతో రైతులు గత్యంతరం లేక దళారులకు పత్తిని విక్రయిస్తున్నారు. దళారులు రూ. 6,800 నుంచి రూ. 7,100వరకు రైతుల వద్ద పత్తిని కొని సీసీఐకి తీసుకెళ్లి బినామీ రైతుల పేరిట రూ.8,060 నుంచి రూ.8120 రూపాయల ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పత్తి పం ట వివరాలు ఆన్‌లైన్‌లో లేకపోవడం, గ్రామస్థాయి వ్యవసాయాధికారులు పంటల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడం రైతులకు ఇబ్బందిగా మారింది. దీనిని ఆసరా చేసుకుని దళారులు బినామీ రైతుల ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా నంబరు, పట్టాపాసుపుస్తకం ఇచ్చి జిన్నింగ్ మిల్, సీసీఐ కేంద్రాల్లో విక్రయిస్తున్నారు. సీసీఐ కేంద్రాల వద్ద మార్కెటింగ్ శాఖ అధికారుల పర్యవేక్షణ కరువైందని. బడా బాబుల అండదండలు, అధికారుల అండతోనే అక్రమ కొనుగోళ్లు సాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.సంబంధిత శాఖ అధికారులు స్పందించి జిన్నింగ్ మిల్ సీసీఐ కేంద్రాల వద్ద దళారుల బారి నుండి కాపాడి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.

# అక్రమార్కులు కట్టకు గండి కొట్టారు...అధికారులు మూశారు

(మొదటి పేజీ తరువాయి..)

యధావిధిగా మట్టిని పోయించారు. దీంతో కుంటకట్ట కబ్జాపై నిజాయితీగా సామాజిక బాధ్యతగా వార్తలు రాసి కట్టను కాపాడిన విలేకరులను అధికారులు,కాంగ్రెస్ నేతలు,ప్రజానీకం అభినందించారు. ఈ ఒక్క సంఘటనతో తూప్రాన్ లో ఏ విలేకరులు ఎటువైపు పనిచేశారో,ఎవరివల్ల కట్టకు విముక్తి లభించిందో ప్రజలకు అర్థమైపోయింది.ఆర్డీవో ఆదేశాల మేరకు ఇరిగేషన్ డీఈ శ్రీకాంత్, ఏ ఈ అనురాధ,డిప్యూటీ తహసిల్దార్ శ్రీకాంత్,గిర్దావర్ ప్రేమ్ కుమార్ లు దగ్గరుండి గండి కొట్టిన కుంటకట్టను పూడ్చివేయించారు.కట్టను తవ్వి రోడ్డేయడానికి అనుమతులున్నాయంటూ కాంగ్రెస్ నేతలు కొన్ని పత్రికల్లో వార్తలు రాయించిన రోజే అధికారులు అక్రమంగా తవ్విన కట్టను పూడ్చివేయించడం గమనార్హం.పైగా కాంగ్రెస్ నేతలు వచ్చి కట్ట వద్ద పటాకులు కాల్చి సంబరాల్లో పాల్గొనడం,అక్రమ కబ్జలను వెలుగులోకి తెచ్చిన విలేకరులను అభినందించడం కొసమెరుపు. గతంలో కూడా ప్రభుత్వాసుపత్రి ముందు ఉన్న సర్గల కుంటకట్ట కబ్జాపై స్థానిక విలేకరులు కొందరు వార్తలు రాసి అడ్డుకున్న సందర్భాలను ప్రజలు గుర్తుచేసుకున్నారు.దొంగతనం చేసిన వారే దొంగా దొంగా అని అరిచినట్లు సామెతగా కట్టను తవ్విన ఘనులే తామేం చేయలేదంటూ కాంగ్రెస్ పార్టీకి మచ్చను అంటగట్టే ప్రయత్నం చేశారు.ఇందుకు కొందరు విలేకరులను పావులుగా వాడుకొని అనుకూలంగా వార్తలు రాయించారు.ఈ విషయం గ్రహించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సదరు వ్యక్తులకు వార్నింగ్ ఇవ్వడంతో పాటు కట్టను యధావిధిగా పోయించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం.

# పల్లెల్లో నువ్వా-నేనా...?

(మొదటి పేజీ తరువాయి..)

ఎవరి అదృష్టం ఏ దిశలో తిరుగుతుందో రోజులు దగ్గరపడుతుండడంతో ఆశావాదుల హడావుడి మరింత వేగం అందుకుంది.ఓటరులపై నేతల వేట లిక్కర్, డబ్బు, వాహనాలు ఎవరికీ మద్దతు ఇవ్వాలి? ఎవరితో చేతులు కలపాలి? గ్రామాల్లో అభ్యర్థుల కదలిక ఇదే.ఓటర్లను మనసులో పెట్టుకునే ప్రచారాలు కంటే చేతిలో కనిపించే లిక్కర్, క్యాష్, వాహనాలు, చిన్న పనుల హామీలు ఎక్కువ ప్రభావం చూపుతాయని అభ్యర్థులు భావిస్తున్నారు. "ఓటు కు ఎంత?" అన్న అండర్‌కరెంట్ ప్రతి ఇంటి వద్ద వినిపిస్తోంది. కొందరు అభ్యర్థులు సూటిగా, మరికొందరు అండర్‌కవర్‌గా ఓటర్లతో డీళ్లలో నిమగ్నమయ్యారు.చిన్న గ్రామాలలో 10 20 లక్షలు పెద్ద పంచాయతీల్లో కోటి వరకు 'రాజకీయ పెట్టుబడి'

### గెలవాలనే పట్టుదల, భవిష్యత్తు లెక్కలు

చిన్న గ్రామ పంచాయతీలు 10 నుండి 20 లక్షల వరకు ఖర్చులు అలవోకగా అంచనా వాహనాలు, ప్రచార బృందాలు, బూత్ మేనేజ్‌మెంట్, పెద్ద, ఆదాయవంతమైన పంచాయతీలు 70 లక్షల నుంచి కోటి రూపాయల వరకు 'పొలిటికల్ ఇన్వెస్ట్‌మెంట్' రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూమి డీలర్లు ఏ మాత్రం వెనకాడని పరిస్థితి గెలిస్తే భవిష్యత్ లాభాలు రెట్టింపు అనే సూటి లెక్క



**రియల్ ఎస్టేట్ బూస్ట్ %-% అభ్యర్థుల ఖర్చులు ఆకాశమంత**

కొండాపూర్ మండలం పరిధిలో గిర్మాపూర్ నుంచి శివన్నగూడెం వరకు రోడ్డు నిర్మాణం జరుగుతుందనే అంచనా,గ్రామాల విలువ ఒక్కసారిగా పెరిగింది.ముని దేవునిపల్లి, కొనాపూర్, గంగారం, మహ్మదాపూర్, హరిదాస్పూర్, తెర్పోల్ ప్రాంతాల్లో వెంచర్లు వరుసగా వస్తున్నాయి.ఇల్లు స్థలాలు, భూములకు డిమాండ్ భారీగా పెరగడంతో నాయకుల జేబుల్లో డబ్బు ప్రవాహం పెరిగింది. అదే ఇప్పుడు ఎన్నికల్లో ధారాళంగా ఖర్చు అవుతోంది.మల్కాపూర్ పట్టణ వైపుకి%ౌ% కొత్త పరిశ్రమల ప్రభావం మల్కాపూర్, మల్లేపల్లి, గుంతపల్లి, గొల్లపల్లి శివారుల్లో పరిశ్రమలు తెరుచుకోవడంతో అకస్మాత్తుగా భూముల ధరలు ఎగబాకాయి.ఈ ప్రాంతాల్లోని పంచాయతీలు ఇప్పుడు 'సువర్ణ పంచాయతీలు' గా అభ్యర్థుల కంట పడ్డాయి."ఏ ఖర్చైనా పెట్టి గెలుచుకోవాలి గెలిస్తే భవిష్యత్ నా సొమ్ము"అనే ధోరణిలో ఈ మండలంలో పోటీ తీవ్రమవుతోంది.గ్రామాల్లో బిరుదులతో పర్యటనలు ఓటర్లను పలకరిస్తున్న ఆశావాళ్లు ప్రతి గ్రామంలో ఒక్కో అభ్యర్థి 5%-%6 బిరుదులతో పరిచయం చేసుకుంటూ ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలి

(మొదటి పేజీ తరువాయి..)



కలెక్టర్ పి ప్రావీణ్య , జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ , అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,అదనపు ఎస్పీ రఘునందన్ రావు లు వీ.సీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా గల గ్రామ పంచాయతీలకు మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేయడంజరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా గల గ్రామ పంచాయతీలకు మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని గుర్తు చేశారు. డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు.అనంతరం పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ ని బుధవారం నోడల్ అధికారులు ఎంపిడిఓ లు తాహసిల్దార్లు తో సంగారెడ్డి కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ... గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.00 గంటల వరకు విడుదల చేయాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు . సమయపాలన పాటించని పక్షంలో చర్యలు తప్పవన్నారు . పంచాయతీ ఎన్నికల భాగంగా మొదటి దశ నామినేషన్ జిల్లాలో మొత్తం 7 మండలాల్లోని 136 గ్రామ పంచాయతీలకు గాను మొదటి దశ నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో, ప్రతీ గ్రామ పంచాయతీకి సంబంధించిన రిజర్వేషన్లు, పోలింగ్ కేంద్రాల జియో-లోకేషన్ వివరాలు, ఇతర డేటాలను వెంటనే టి-పోల్ వెబ్‌సైట్ మరియు యాప్‌లో అప్లోడ్ చేయాలని ప్రత్యేకంగా ఆదేశించారు. ఎన్నికల సమాచారాన్ని నిరంతరం, ఆలస్యం లేకుండా అప్‌డేట్ చేయడం ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ,అదనపుఎస్పి రఘునందనరావు ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జెడ్పి సీఈఓ జానకి రెడ్డి ,సంబంధిత నోడల్ అధికకారులు ,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30వ తేదీన నామినేషన్లు పరిశీలన, డిసెంబర్ 1వ తేదీన అప్పీళ్లు, 2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్లు స్వీకరణకు 147 మంది రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు.ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్ లో ఖచ్చితంగా తేదీ, సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు.ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాల యాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని కార్యక్రమంలో మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోకెల్లా సర్వోన్నతమైనది భారత రాజ్యాంగం



## :పి. ప్రావిణ్య, జిల్లా కలెక్టర్.

**సంగారెడ్డి మేజర న్యూస్ ప్రతినిధి**

మన భారత రాజ్యాంగం అన్ని దేశాల రాజ్యాంగాలలో కంటే సర్వోన్నతమైనదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి అంబేద్కర్ ప్రభుత్వ న్యాయ కళాశాలలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది కలిసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ ను చదివి, రాజ్యాంగ విలువలను పాటించేందుకు అంకిత భావంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా న్యాయ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు... ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగం ఎప్పుడు నూతన మైనది అన్నారు. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులు చేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగ వర్ణ మార్పులు చేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా భారత రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు. మన రాజ్యాంగం పరిధిలోకి ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులకు సమాన అవకాశాలు, సమాన అధికారాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. భారత రాజ్యాంగ పరిరక్షణలో న్యాయ విద్యార్థుల పాత్ర ఎనలేనిదన్నారు. సంగారెడ్డి న్యాయ కళాశాలలో ప్రతిభగల అధ్యాపక బృందం ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. న్యాయ కళాశాల విద్యార్థులు తమ శిక్షణ కార్యక్రమంలో న్యాయవిద్యలో మేలుకువలు సాధించి ఉన్నత విద్యా అవకాశాలతో పాటు ఉత్తమమైన న్యాయవాదులుగా, న్యాయాన్ని న్యాయపుణులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ సూచించారు. న్యాయ విద్యా డిగ్రీ తో సరి పెట్టుకోకుండా ఉన్నత చదువులు చదివి జీవితంలో న్యాయ సంగారెడ్డి న్యాయ కళాశాల విద్యార్థులు స్థిరపడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపకుని ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలి

**కొండపాక మెజర్ న్యూస్....**



సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి అనంతులప్రశాంత్ అన్నారు బుధవారం మండల పరిధిలోని బందారం అంకిరెడ్డిపల్లి దర్గా గ్రామాలలో పల్లె పల్లె నా గులాబీ జెండా కార్యక్రమాన్ని నిర్వహించి వారు మాట్లాడారు గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారులకు వచ్చిందని డిసెంబర్లోజరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా తాగిన బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీలో ఉన్న అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులు కార్యకర్తలు అందరు కలిసి వారికి సహకరించి గెలిపించుకోవాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారానికి వస్తే ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారిని ప్రశ్నించాలని ప్రజలను కోరారు కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరిత పార్టీ అని కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ పార్టీ శ్రీరామరక్ష అని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాగళ్ల దుర్గయ్య రాధాకృష్ణన్ రెడ్డి మంచాల శ్రీనివాస్ జైపాల్ రెడ్డి ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు నేరుగా వచ్చి సహాయం పొందగలరు...

### తహసిల్దార్ అబ్దుల్ రెహమాన్...

**అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్**



మధ్యవర్తులను నమ్మి ప్రజలు మోసపోవద్దని అక్బర్ పేట భూంపల్లి మండల తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ ప్రజలకు సూచించారు. బుధవారం ఆయన తహసిల్దారుగా శనివారం బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ... మండల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తన వద్దకు వచ్చి తమ సమస్యను చెబితే పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. మధ్యవర్తుల మాటలు నమ్మి డబ్బులను వృధా చేసుకోవద్దని పేర్కొన్నారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తపడాలని సూచించారు. నేటి నుండి ఎన్నికల కోడ్ అమరులోకి వచ్చినందున ప్రజలు పోలీసులకు, రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని సూచించారు. అలాగే డబ్బులను ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తే వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి బోరు మోటారు

**అక్బరు పేట భూంపల్లిబీ మేజర్ న్యూస్**



అక్బరు పేట భూంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి నీటి సదుపాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య దృష్టికి తీసుకువెళ్ళారు. ఆయన తక్షణ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కార్యాలయానికి బోరు మోటారు సాంక్షన్ చేయించి నీటి సదుపాయాన్ని సమకూర్చారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య చేతుల మీదుగా బోరు మోటాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అక్బర్ పేట మాజీ సర్పంచ్ స్వరూప బుచ్చయ్య, మండల కుమార్, సుమన్, యాదగిరి, నాగరాజు, శంకరయ్య, బాణాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పరామర్శ



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిది**

కల్హేర్ మండల్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన జన్మల పెద్ద భూమయ్య ఆరోగ్యం బాగా లేనందున సంగారెడ్డి సహస్ర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మంగళవారం హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి డాక్టర్ లకు మంచి వైద్యం అందించాలని కోరి కుమారుని మల్లయ్యకు ధైర్యం చెప్పిన తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి వారి వెంట కల్హేర్ మండల గ్రామ తాజా మాజీ సర్పంచ్ భర్త బాలయ్య తదితరులు ఉన్నారు



## నూతన సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ కాలువలకు శంకుస్థాపన్ చేసిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిది**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని దుర్గమ్మ కాలనీ మరియు అనుషమ్మ కాలనీలో నూతన సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ కాలువలకు బుధవారం శంకుస్థాపన్ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మాజీ మున్సిపల్ వైస్ దారం శంకర్ సెట్, మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి ముంతాజ్ సెట్ తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప అశోక్ పాటిల్, మాజీ కౌన్సిలర్లు హనమ%శీ%డ్లు వివేకానంద, సద్దాం, మజీద్ సంజీవ్ రెడ్డి మొయినుద్దీన్, గౌస్ చిస్థి, మారుతి, పండరి నాయక్ మరియు మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 76వ భారత రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిది**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో బుధవారం 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ లో నిర్వహించిన రాజ్యంగా అవగాహన సదస్సుకు స్థానికి శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముక్య అతిథిగా హాజరై ప్రజల్లో రాజ్యాంగ ప్రమాణాలు ప్రజాసమ్య విలువలపై అవగాహన పెంపునకు పిలుపునిచ్చారుఅనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాజ్యంగా నిర్మాతల త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర జాతీయ స్థాయి వరకు రాజ్యాంగ విలువను ఆచరణలు ఉంటే అసలు ప్రజాస్వామ్యం బలపడుతుందని అభిప్రాయపడ్డారు యువత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు కర్తవ్యాలను తెలుసుకుని సమాజంలో మార్పులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు విద్యార్థులు న్యాయవాదులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం



**చేర్యాల:**

సుబ్రహ్మణ్య షష్ఠి పురస్కరించుకుని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ నిర్వహకుల ఆధ్వర్యంలో బుధవారం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పండితులు దేశపతి చేతన్య శర్మ, ప్రహ్లాద్ వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, అర్చన అభిషేక కార్యాక్రమాలను నిర్వహించి ప్రత్యేక వేదిక ద్వారా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా అయ్యప్ప స్వాములు చేసిన భజన కార్యక్రమంతో ఆలయ ఆవరణ మారుమోగింది. మెదట సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో తీసుకరాగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. సాయంత్రం స్వామికి పట్టాభిషేకం నిర్వహించి సకీర్తన చేశారు. వచ్చిన భక్తులకు తీర్ధ ప్రసాదలతో పాటు అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

# ఉపన్యాస పోటీ విజేతలకు బహుమతుల ప్రధానం



**కొండపాక, మేజర్ న్యూస్....**

ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు భావ ప్రకటన స్వేచ్ఛ అలవడటంతో పాటు విషయ పరిజ్ఞానం పెరుగుతుందని దుద్దెడ సాయి కృప హైస్కూల్ ప్రిన్సిపల్ వనజ అన్నారు. వ్యాసరచన ద్వారా విద్యార్థులలో విషయ ఆసక్తి పెంపోందుతుందని ఆమె పేర్కొన్నారు. దుద్దడలో బుధవారము జిల్లాస్థాయి వ్యాసరచన-ఉపన్యాస పోటీలను సాయి కృప హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. సమావేశంలో వనజ మాట్లాడారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించడం ద్వారా విషయ సంగ్రహణ శక్తి పెరుగుతుందన్నారు. పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సెల్ ఫోన్ వినియోగం ద్వారా కలిగే లాభనష్టాల అంశంపై విద్యార్థులకు ఉపన్యాస వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశారు. న్యాయ నిర్ణేతలుగా దుబ్బాక సిద్ధార్థ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కె. రవీందర్, సీనియర్ జర్నలిస్టు వడ్లకొండ శ్రీనివాస్, అడ్వకేట్ పెద్దంకుల శ్రీకాంత్ వ్యవహరించారు. ఉపన్యాస పోటీల విభాగంలో ఇద్దరు విద్యార్థినిలు సంయుక్తంగా ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. -కమల లాలిత్య - గజ్వేల్ సాయి జిడిఆర్ హైస్కూల్ , మనిషా దుద్దెడ సాయికృప విద్యాలయం ,తృతీయ బహుమతి - యాస్మిన్ - వికాస్ హై స్కూల్ సిద్దిపేట,కన్సోలేషన్ బహుమతులు-మనితేజ్-సెయింట్ ఆన్స్ హైస్కూల్ కుకునూరు పల్లి , భావన శ్రీ దుద్దెడ సాయి కృపా విద్యాలయం విద్యార్థులు బహుమతులు అందుకోగా... వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి, ద్వితీయ బహుమతులను సిద్దిపేట గాయత్రి విద్యాలయం విద్యార్థినీలుకె. ఆధ్యా, జి.సాయశ్రీ లు కైవసం చేసుకున్నారు. వికాస్ హైస్కూల్ కు చెందిన నక్షత్ర తృతీయ బహుమతి దక్కించుకోగా కన్సోలేషన్ బహుమతులను ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీ విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థిని వై .ప్రవష్టి, కుకునూరుపల్లి సెయింట్ ఆన్స్ హైస్కూల్ విద్యార్థిని లక్షిత లు అందుకున్నారు. కార్యక్రమములో సాయి కృప విద్యాలయం పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఈ కాంతారావు, సాయి కృపా విద్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పంజ రమేష్ లు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...

**దుబ్బాక మేజర్ న్యూస్...**




బుధవారం రోజున రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేటలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాసం బొమ్మలు వేయడం క్విజ్ మొదలైన అంశాలలో పోటీలు నిర్వహించారు. ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులతో ప్రదర్శించిన నమూనా గ్రామసభ ప్రత్యేకంగా నిలిచింది. విద్యార్థులు ప్రదర్శించిన 100 మంది జాతీయ నాయకుల చిత్రపటాలను తరగతుల వారీగా ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా మండల విద్యాధికారి ప్రభుదాస్ ఎంపీడీవో భాస్కర శర్మ హాజరైన కార్యక్రమాన్ని ఆద్యంతం వీక్షించారు అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించి రాజ్యాంగ దినోత్సవ ప్రత్యేకతను రాజ్యాంగ విలువలను విద్యార్థులు కాపాడవలసిన అవసరాన్ని వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన కార్యక్రమాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రహదారి నాగరాజు మదన్మోహన్ యాది లక్ష్మి టీచర్ల తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విశిష్ట కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు వివిధ అంశాలలో అవగాహన కల్పిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ సామలేటి బుచ్చిబాబు ని ఉపాధ్యాయులను విద్యాధికారి ఎంపీడీవో ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ కళాశాలలో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తాసిల్దార్ దేవదాసు ,స్థానిక ఎస్సై హనుమంతు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిందని వాటిని అధికారులు, పోలీసులు గౌరవించాలని సూచించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి సంబంధించిన వివిధ అంశాలపై విద్యార్థులకు ప్రిన్సిపల్ కృష్ణకుమార్ అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులను యువజన వికాస సమితి అధ్యక్షుడు విజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐ జయప్రకాష్ నారాయణ, సమితి కార్యదర్శి విజయ్ గౌడ్, సభ్యులు షణ్ముఖ, వెంకటేష్ గౌడ్, శంకర్ ,అనిల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాలల్లో పవర్ కట్

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో 27 వ తేదీన నిర్వాహన మరియు ఆఫ్ గ్రేడేషన్ పనుల కారణంగా నిర్దిష్ట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారి వెంకట్ రామ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 33/11 కెవి చక్రపురి కాలనీ సబ్స్టేషన్ నుంచి వచ్చే పవర్ నిలిపివేయడం జరుగుతుంది.ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు లాలాబాయి కాలనీ, శాంతినగర్ కాలనీ, హైలాపూర్ తండా, సాయి అంబిక, దుర్గా హెూం, సీత లేఔట్, నరేంద్ర రావు కాలనీ, నవ్య లేక్ ,బిహెచ్ఇఎల్, గ్రీన్ఫీల్డ్ , సాయి అంబిక మరియు 11 కెవి రాజరాజేశ్వరి ఫీడర్ ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు చైతన్య కాలేజ్, సాయి అంబిక ఫేస్2, రాజా రాజేశ్వరి పిఎన్ఆర్ కాలనీ, పైన తెలిపిన కాలనీవాసులందరూ ఎలక్ట్రిసిటీ సిబ్బందికి, ప్రజలు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

# నూతన ఎస్సై ని కలిసిన పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిది**

నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కల్హేర్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రవి గౌడ్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి ప్రవీణ్ బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి దిశగా మరో అడుగు... కొత్త బ్రిడ్జ్ ప్రారంభించిన ఎమ్మెల్యే...

## ప్రజా అవసరాల దృష్ట్యా నూతన వంతెనను ప్రారంభించిన ఎమ్మెల్యే...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వడక్పల్లి గ్రామ పరిధిలో రెండు కోట్ల 45 లక్షల రూపాయల అంచనా భయంతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని బుధవారం ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. అనంతరం బొమ్మన్ కుంటలో 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు వడక్ పల్లి లో 10 లక్షల రూపాయల భయంతో నిర్మించనున్న సిసి రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల దీర్ఘకాల డిమాండ్లను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన అంతర్గత రవాణా సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో హై లెవెల్ బ్రిడ్జిలు కల్వర్టులు నిర్మిస్తున్నమని ఆయన తెలిపారు.ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఆధునిక ప్రమాణాలతో నిర్మించిన వంతెనలు భద్రత నాణ్యత పరంగా ఆదర్శవంతమని వివరించారు. ప్రాజెక్టు పూర్తి కావడంలో పని చేసిన ఇంజనీర్లు కాంట్రాక్టర్లు స్థానికులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఇంజనీరింగ్ డీఇ వెంకటరమణ, సురేష్, నాయకులు మల్లేష్ పాండు భాస్కర్ గౌడ్ శ్రీకాంత్ రెడ్డి రామిరెడ్డి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులందరూ భగవన్నామస్మరణ లో ముందుండాలి



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

భక్తులందరూ భగవన్నామ స్మరణలో ముందుండాలని అప్పుడే మానవ జన్మకు ముక్తి లభిస్తుందని అక్కమహాదేవి పీఠాధిపతి చిన్న మల్లికార్జున స్వామీజీ భక్తులకు పిలుపునిచ్చారు. బుధవారం నాడు మండలంలోని కుస్నూర్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మా భూముగొండేశ్వర విగ్రహాన్ని కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ భక్తులందరూ భగవ నామస్మరణ కొరకు సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు.బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ మారుమూలమైన కుస్నూర్ గ్రామంలో బొంగునేశ్వర విగ్రహం ఏర్పాటు చేసి ఇంత పెద్ద మొత్తంలో కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు గొల్ల కురుమలంతా ఐక్యంగా ఉండి తమ హక్కుల కొరకు పోడాలను పోరాడాలని పిలుపునిచ్చారు అతిథులందరికీ కుస్నూర్ కురుమ సంఘం తరఫున శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు అంతకుముందు గ్రామ పురవీధుల గుండా గొల్ల బిర్లా డోలు వాయిద్యాలతో ముందు ఆటపాటలు చేస్తూ డ్యాన్సులు డ్యాన్సులు నిర్వహిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు మహిళలు స్వామివారికి బోనాలు సమర్పించారు అనంతరం గ్రామంలో అన్న ప్రసాదం నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు.మాజీ ఎంపీటీసీ నల్లోల ఆగమయ్య.మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి విట్టల్. మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎం ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి శివకుమార్ పాటిల్. మాజీ ఉపసర్పంచ్ రాజశేఖర్ గౌడ్.మాజీ డైరెక్టర్ బసవరాజ్. నాయకులు జ్ఞానేశ్వర్,పలువురు గ్రామ పెద్దలతో పాటు కురుమ సంఘం నాయకులు ఆవు కొండ నర్సింలు, ప్రభాకర్,ఒగ్గు విటల్, పెంటయ్య, పలువురు దాతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలి:ఎస్సై చైతన్య కిరణ్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 3డు విడతలుగా జరగనున్న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున ప్రజలందరూ కూడా 50,000/-(యాభై వేల రూపాయలు)కన్నా ఎక్కువ డబ్బును వెంట తీసుకెళ్లొద్దు అని అంతకు మించి డబ్బులు,నగలు వంటి విలువైన వస్తువులు ఉంటే వాటికి సంబంధించిన పత్రాలు తమదగ్గర పెట్టుకోవాలని,పత్రాలు లేని యెడల పోలీసుల తనిఖీలలో పట్టుబడితే వాటిని జప్తు చేయడం జరుగుతుందని,జప్తు చేసిన వాటిని సరైన ధ్రువపత్రాలు చూపించిన తర్వాత మాత్రమే వాటిని తీసుకోవడానికి వీలు ఉంటుందని బుధవారం నాడు రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు అలాగే ఎవరైనా కూడా ఎన్నికలు ముగిసే వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం విధించిన నియమనిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ వాటికి అనుగుణంగా నడుచుకోవాలని,అభ్యర్థుల ప్రచారంలో భాగంగాఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం,ఉపన్యాసాలు ఇవ్వడం,శాంతి భద్రతలకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, అలాగే అందరూఎన్నికలు ప్రశాంతంగా ముగిసేల సహాయసహకారాలు అందించాలని ఎస్సై చైతన్య కిరణ్ కోరారు

# అంబేద్కర్ చూపిన మార్గంలో నడిస్తేనే సమాజం ముందుకు సాగుతుంది....



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు డివిజన్ పరిధిలోని భారతరత్న డాక్టర్స్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ చూపిన సమానత్వం న్యాయం విద్య అనే మూడు ప్రధాన విలువలు సమాజాభివృద్ధికి పునాది అని ఆయన పేర్కొన్నారు.అంబేద్కర్ సిద్ధాంతాలు అమల్లో ఉంటేనే అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. విద్యా ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే అంబేద్కర్ లక్ష్మణ్ ఆయన ఆకాంక్షించారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు తీసుకొస్తున్న పథకాలు అంబేద్కర్ ఆశలతో అనుసంధానమై ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ దళిత సంఘాల ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు గుంతలు పూడ్చిన విద్యార్థులు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

పెద్దాపూర్ తొగర్ పల్లి ప్రధాన రహదారిపై గుంతలు పెరిగి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, స్కూల్ విద్యార్థులు చూపిన సామాజిక బాధ్యత ఆదర్శంగా నిలిచింది.పెద్దాపూర్ నుండి తోగర్‌పల్లి దారి వెంటనున్న నర్సరీల నుండి పాడైన మొక్కలకు కట్టిన మట్టి ప్యాకెట్లను తీసుకుని, రోడ్డులో ఏర్పడిన గుంతలను విద్యార్థులు స్వయంగా పూడ్చారు. సమాజం పట్ల తాము చేయగల చిన్న సహాయం కూడా ఎంత ఉపయోగకరమో తమ చర్యతో నిరూపించారు.నేటి బాలలే రేపటి భారత నిర్మాతలు అన్న మాటకు నిలువెత్తు నిదర్శనంగా విద్యార్థుల ఈ సేవా కార్యక్రమం నిలిచిందని పెద్దలు అభినందించారు.

# రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**



మన్సన్‌పల్లి గ్రామంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ అధ్యక్షులు హెచ్.శేఖర్ ఆధ్వర్యంలో బుధవారం కార్య క్రమాలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని, దేశంలోని అన్ని వర్గాల ప్రజల హక్కులు ప్రయోజనాలను కాపాడేది భారత రాజ్యాంగమేనని శేఖర్ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించే వారు నిజమైన దేశభక్తులు అన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగం భారత రాజ్యాంగమని గుర్తుచేశారు.కార్యక్రమంలో నర్సింలు, మల్లేశం, రామచంద్రయ్య, రామచందర్ రెడ్డి, దావల్ రెడ్డి, బుచ్చయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన అవుసుల కుంట కట్టను యధావిధిగా పోసిన అధికారులు

**- కుంటకట్ట అక్రమాలపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

**- సూర్య వార్త కు స్పందన**



**తూప్రాన్, మేజర్ న్యూస్:**

తూప్రాన్ పట్టణంలోగత మూడు రోజుల క్రితం అవుసులోని కుంటకట్ట ఆక్రమణకు గురయితే అధికారులు స్పందించారు. కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశాల మేరకు కుంట కట్టను యధావిధిగా పునర్ నిర్మించారు. ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్ మరియు ఏఈ అనురాధ లు అక్రమార్కులు ధ్వంసం చేసిన కుంటకట్టను జేసీబీ తో యధావిధిగా నిర్మించేశారు. కుంట కు సంబంధించిన అసలు యజమాని లక్ష్మణ్ రావు కుటింబికులు అక్కడకు చేరుకుని మీడియా తో మాట్లాడుతూ అసలు పట్టాదారులము మేమె అంటూ ఈ కుంటను త్రవ్వే అధికారం ఎవరికి లేదని అన్నారు. మేము అనుమతి ఎవరికి ఇవ్వలేదని కుంటను త్రవ్విన అక్రమార్కులను హెచ్చరించారు. అనంతరం అక్కడకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, విశ్వరాజ్, కొడిప్యాక నారాయణ గుప్త, మామిండ్ల కృష్ణ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అక్రమాలను సహించదని ఈ కుంటకట్ట కబ్జా లో పార్టీకి గాని, మా నాయకులు మాజీ ఎమ్మెల్యే తూముకుంటా నర్సారెడ్డికి గానీ ఎలాంటి సంబంధం లేదని మీడియా సమావేశంలో తెలిపారు. అనంతరం కుంట కట్ట ను పునరుద్ధరించడంలో కీలకంగా పని చేసిన జర్నలిస్టుల ను అభినందించారు. అక్రమాలకు అడ్డుకట్టవేయడంలో విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజలు కలిసి పటాకులు కాల్చారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, విశ్వరాజ్, మామిండ్ల క్రిష్ణ, నారాయణ గుప్త, బొంది సిద్ధిరాములు గౌడ్, యం.డి ఉమర్, బొల్లు నాగులు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు తప్పని సరిగా పాటించాలి

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**




తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు సంబంధించి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా నిబంధనలు పాటించాలని హద్నూర్ ఎస్ఐ సుజిత్ అన్నారు. బుధవారం నాడు మండల పరిధిలోని హద్నూర్ పీఎస్ స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా మూడు విడతలుగా జరగనున్న ఎన్నికల నోటిఫికేషన్ ఉన్నందున రూ. 50వేలకు మించకుండా తమ వెంట తీసుకెళ్లవద్దన్నారు. అలాగే రూ.50వేలకు మించి డబ్బులు, నగలు వంటి విలువైన వస్తువులు ఉంటే వాటికి సంబంధించిన పత్రాలు తప్పని సరిగా ప్టైకోవాలని, అందుకు సంబంధించి పత్రాలులేనిచో వాటిని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా జప్తు అయిన వస్తువలకు సంబంధించి సరైన పత్రాలు చూపించిన తరువాత తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఎన్నికలు ముగిసే వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం విధించిన నియమనిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ వాటికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ముఖ్యంగా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారంలో భాగంగా ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం, ఉపన్యాసాలు ఇవ్వడం, శాంతి భద్రతలకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రజలందరూ గమనించి ఎన్నికలను సజావుగా సాగేలా చూసి తమకు సహకరించాలని కోరారు.

## మెదక్ నూతన విద్యుత్ డివిజన్ ఇంజనీర్‌గా రామేశ్వర స్వామీ

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



మెదక్ విద్యుత్ శాఖ నూతన డివిజనల్ ఇంజనీర్ (డిఈ)గా రామేశ్వర్ స్వామీ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.సంగారెడ్డి టి ఆర్ఈ ఏడిఈగా విధులు నిర్వహిస్తున్న రామేశ్వర స్వామీ పదోన్నతిపై మెదక్ డివిజన్ డిఈగా నియమితులయ్యారు.ఈసందర్భంగా మెదక్ విద్యుత్ అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామేశ్వర స్వామీ మాట్లాడుతూ విద్యుత్ అధికారులు,సిబ్బంది సహకారంతో మెదక్ డివిజన్ ను మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈకార్యక్రమంలో 1104 యూనియన్ నాయకులు నేత ప్రసాద్,విఠల్,రాంపురం నాగేష్, వరప్రసాద్,కామారం శ్రీనివాస్,వివిఎల్ఎన్ రెడ్డి,విజయ్ కుమార్,రవీందర్ గౌడ్,మరాఠీ శ్రీనివాస్,ఇబ్రహీం,దుర్గా ప్రసాద్,టేక్మల్ సంగయ్య,బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## రాయన్ పల్లి మాజీ సర్పంచ్ సిద్ద గౌడ్ మృతి బాధాకరం.



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యం. అంజాగౌడ్ సోదరుడు రాయన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధ గౌడ్ గుండె పోటుతో బుధవారం మృతి చెందారు.ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి రాయిన్ పల్లి గ్రామానికి చేరుకొని సిద్ద గౌడ్ భార్య లక్ష్మిని,అన్న అంజ గౌడును ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపారు. ఆకస్మికంగా కుటుంబ సభ్యుణ్ని కోల్పోవడం చాలా బాధాకరమని అని అన్నారు.వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా సిద్ధ గౌడ్ సర్పంచ్ గా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.వీరివెంట జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి,నాయకులు కొత్తపల్లి. కిష్టయ్య, యాదగిరి,మైస గౌడ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఇమాంపూర్ లో ఇందిరమ్మ గృహ ప్రవేశాలు,

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మండలం ఇమాంపూర్ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ గృహాలను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.గ్రామాన్ని మోడల్ విలేజీగా ఎంపిక చేసిన అధికారులు గ్రామంలో 18 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు.ఇందులో బుధవారం అల్లాడి అమృత,అల్లాడి కొమురమ్మ కుంటుబాలను మాజీ ఎమ్మెల్యే గృహ ప్రవేశాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్,కోడిపాక నారాయణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ జింక మల్లేశం,సిద్ధిరాములు గౌడ్,బజారు విశ్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయడమే ప్రభుత్వ లక్ష్యం:జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**




రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగాలేక పోయిన రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య అన్నారు, మండల కేంద్రమైన రాయికోడ్, సింగీతం,నాగ్వార్ గ్రామాలలో మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య,సైన్సు అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చీరలను పంపిణీ చేశారు,అంతకుముందు సింగీతం,నాగ్వార్ గ్రామాల్లో గ్రంధాలయ పబ్లిక్ రీడింగ్ రూమ్స్ ను ప్రారంభించారు,అలాగే మండల కేంద్రంలోని రైతు వేదికలో స్వయం సహాయక సభ్యులకు మంజూరైన 58 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కును మండల సమాఖ్య సభ్యులకు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జిమండల ప్రత్యేక అధికారి జగదీశ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు మండల నాయకుల చేతుల మీదుగఅందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన మెదక్ ఆర్డిఓ రమాదేవి

**రేగోడు మేజర్ న్యూస్:**

గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను మెదక్ ఆర్డిఓ రమాదేవి రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ నామినేషన్ వేయడానికి వచ్చిన వారికి ఎలక్షన్ కమిషనర్ నిబంధనల ప్రకారమే అనుమతించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆర్డిఓ అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారావమ్మ, గిరిధవార్ లు శరణప్ప, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలి:



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఉద్యమస్ఫూర్తి ప్రతిబింబించేలా ఈనెల 29న దీక్షా దివాసులు ఘనంగా నిర్వహించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింత ప్రభాకర్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని ముఖ్య నేతలతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన దీక్షా దివా సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు.సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు చంటి క్రాంతి కిరణ్, మహా రెడ్డి భూపాల్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు. దీక్షా దివా సందర్భంగా కార్యక్రమాలపై సమగ్ర ప్రణాలిక రూపొందిస్తూ ఏర్పాట్లును చర్చించారు...బి ఆర్ ఎస్ వి నాయకులు అఖిల్ ఆధ్వర్యంలో రూపొందించిన దీక్ష దివాస్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అందులో కట్టుబడి పని చేయాలని సమావేశంలో దిశా నిర్దేశం చేశారు...భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులను గుర్తు చేసుకున్నారు...ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ...కెసిఆర్ దీక్ష చేయకపోతే తెలంగాణ వచ్చేదా అని ఆలోచించాలి... బిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ ను కనుమరుగు చేయడం ఎవరి తరం కాదు..తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో అనే గొప్ప త్యాగ నిరతితో దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు...దీక్షా దివస్ స్ఫూర్తితో తెలంగాణ హక్కుల కోసం పోరాడుదాం...తెలంగాణ ఉద్యమకారులకు, తెలంగాణ అమరుల కుటుంబాలకు సన్మాన కార్యక్రమం...ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ...

కెసిఆర్ పోరాట పటిమతోనే తెలంగాణ సాధించుకున్నాం... భవిష్యత్తు తరాలకు కేసీఆర్ తెలంగాణ ఉద్యమం గురించి తెలియాలి... కెసిఆర్ దీక్ష దివాస్ చేయకుంటే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పాటు అయ్యింది కాదు... కేసీఆర్ పాలన లో దేశానికే ఆదర్శంగా తెలంగాణ ... కెసిఆర్ ఉద్యమాన్ని పాఠ్యపుస్తకాలలో చేర్చాలని అన్నారు... దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం... మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ...సమైక్య ప్రభుత్వంలో ఎంత నిర్బంధం దీక్ష విరమించిండు అని తప్పుడు ప్రచారాలు చేయించిన కేసీఆర్ మొండి గా దీక్షను కొనసాగించారు...ప్రస్తుత తరానికి దీక్ష దివాస్ గురించి తెలియాల్సి ఉంది... పెద్ద ఎత్తున హాజరై దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం...మాజీ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...కెసిఆర్ దీక్ష తోనే తెలంగాణ సాధ్యమైందని... తెలంగాణ కెసిఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా నిలిచింది.దీక్షా దివాస్ సందర్భంగా కెసిఆర్ నుండి పట్టు పోరాట పటిమ నేటి తరానికి తెలియాల్సి అవసరం ఉంది...కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం , బాల్ రాజ్, మెట్టు కుమార్ ,మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డా శ్రీహరి, పట్టణ కార్యదర్శి పేరమళ నర్సింలు, వివిధ నియోజకవర్గాల ముఖ్య నాయకులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ న్యాయ దినోత్సవం




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

జాతీయ న్యాయ దినోత్సవంను పురస్కరించుకొని, బుధవారం నాడు సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి జి. భవాని చంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా, జి. భవాని చంద్ర స్వయంగా 'సంవిధాన ప్రతిజ్ఞ'ను చదివి, అందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ విలువలు, న్యాయసేవ, సమాన న్యాయం వంటి అంశాలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సిన అవసరాన్ని ఆమె ప్రత్యేకంగా వివరించారు.తదుపరి ఆమె మాట్లాడుతూ,నేషనల్ లా డే మన రాజ్యాంగ నిర్మాతల సేవలను స్మరించుకోవడానికి, ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడానికి ఎంతో ప్రాధాన్యమైందని పేర్కొన్నారు. న్యాయ సేవా సంస్థలు, లోక్ అదాలతలు, లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలు ప్రజలకు వేగవంతమైన మరియు అందుబాటు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు:కె. జయంతి,డాక్టర్ పి. పి. కృష్ణ అర్జున్,జి. సునీత రవీంద్ర రెడ్డి, శ్రీలేఖ, డి. వి. ఆర్. తేజో కార్తిక్, బి. సౌజన్య, ఆర్. అనిత, దుర్గా రాణి ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**



హనుమాన్ నగర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ%శీ% నిర్వహించడం జరిగింది. మంగళవారం రాత్రి పాల్గొన్న టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తి మార్గం మనసుకు ప్రశాంతత ఇస్తుందన్నారు.బుధవారం నాడు ఎంపీ రఘునందన్ రావు శ్రీ వీరాంజనేయ స్వామి మందిర ప్రతిష్టప ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, పట్టణవాసులు, చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.




## అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు ప్రారంభం

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

సదాశివపేట మండల పరిధిలోని గొల్లెగూడెం గ్రామంలో బుధవారం సాయంత్రం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నాటికశాల జోగయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ నిర్మించాలనే ఆలోచన చాలా మంచిదని అమ్మ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం పేదవారిని ఆదుకోవడం, చదువుకోవాలని ఉన్నా కూడా వారి ఆర్థిక పరిస్థితుల వల్ల చదువుకోలేని వారికి ఫౌండేషన్ ద్వారా వారిని ఉన్నత స్థాయి చదువులను చదివిపించడమే వారి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాటికశాల జోగయ్యను నిర్మల జగ్గారెడ్డి ప్రశంసించడం జరిగింది. అనంతరం జోగయ్య మాట్లాడుతూ గ్రామంలో జన్మించిన ప్రతి ఆడశిశువుకు బాలింతలకు కిట్‌తో పాటు రూ.3,000 ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ఉచిత ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు, విద్యార్థి,విద్యార్థినుల కోసం సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అమ్మ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామ అభివృద్ధి, మహిళా%–%శిశు సంక్షేమం, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో అమ్మ ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని జోగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# డివిజన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**రామచంద్రాపురం మేజర్ న్యూస్**

భారతి నగర్ డివిజన్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి బస్టాప్ వద్ద 98 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో రహదారులు, అంతర్గత మురికినీటి కాలువలు, కమ్యూనిటీ హాళ్లు, నూతన పార్కుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పోరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరించండి.

## సంగారెడ్డి కలెక్టరేట్లో గుర్తింపు పొందిన పార్టీల సమావేశం. మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు నేటి నుండి నామినేషన్ లు.



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

మూడు విడుదల లో జరగనున్న సర్పంచ్ ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల తో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా ఎస్పీ పనితోష్ పంకజ్ లతో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..జిల్లాలో మూడు విడతల్లో జరుగునున్న సర్పంచ్ ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు , అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని కలెక్టర్ అన్నారు . ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగావినియోగించుకునేందుకు ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికల జరిగేలా చూడాలని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. పార్టీల నాయకులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని, కరపత్రాల ముద్రణకు ప్రచార సామాగ్రి ముద్రణకు ఎన్నికల ప్రచారం కోసం అవసరమైన అన్ని రకాల అనుమతులను ముందస్తుగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పంచాయితీ ఎన్నికల కు సంబంధించి ప్రత్యేక కంట్రోల్ రూమ్ కలెక్టరేట్లో నెంబర్ 08455-276155 ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు గురువారం నుండి నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారులు సహాయ రైటర్ ఇన్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు కోసం ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలను నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ బృందాలు వారికి కేటాయించిన రూట్లో నిరంతరం అభ్యర్థుల ఎన్నికల ప్రచార తీరును తదితర అంశాలను పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో జిల్లాలో ఏడు మండలాలలో 136 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు మొదటి దశ ఎన్నికల నిర్వహణ కోసం 43 మంది రిటర్నింగ్ అధికారులు 43 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచార సామాగ్రి, ముద్రణ కోసం, నాకోసం ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఆడియో వీడియో పోస్టర్లు సోషల్ మీడియా కంటెంట్ విడుదలకు ముందే ఎం సి ఎం సి( మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ) అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు. వివిధ మీడియాలలో ప్రచార కంటెంట్ ను పర్యవేక్షించడం పేడు వ్యూస్ ను గుర్తించడం మరియు నివేదికలు పంపించడం అభ్యర్థులు ఏ రకమైన ప్రచార కాంటెంట్ ను ఉపయోగించిన ఎంసీఎంసీ అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రచార నికి సంబంధించి న కంటెంట్ , పోస్టర్లు వంటి అంశాలకు సంబంధించిన అనుమతులపై పూర్తి వివరాలు వెల్లడించాలని సూచించారు అనుమతులు లేకుండా చేపట్టే ప్రచారం సోషల్ మీడియాలో నియమా వాళ్ళకి విరుద్ధంగా చేసే పోస్టులు తప్పుడు ప్రచారం చెల్లింపు వార్తలపై ఎం సి ఎం సి కమిటీ నిరంతరం పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార సామాగ్రిని ముద్రించే ప్రింటర్స్ యజమానులు తప్పనిసరిగా ఎన్నికల సామాగ్రిపై తమ ముద్రించిన ఎన్నికల సామాగ్రి సంఖ్య, ప్రింటింగ్ ప్రెస్ అడ్రసు, ఫోన్ నెంబర్ లాంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ సమయంలో బ్యాంకు ఖాతాను సమర్పించాలని తమ ఎన్నికల ఖర్చు లావాదేవీలను ఆ సంబంధిత బ్యాంకు ఖాతా నుండి ఖర్చు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సంఘం నిర్ణయించిన మేరకు మాత్రమే ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చు పెట్టాలని అన్నారు.ఈ సమావేశం లో భారతీయ జనతా పార్టీ తులసి ప్రకాష్ రెడ్డి, కమ్యూనిటీ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) జయరాజు, ఆల్ ఇండియా మజిలీస్ ఈ ఇతహదుల్ ముస్లిమాన్ యాకూబాలి, తెలుగుదేశం పార్టీ బందయ్య,సిపిఐ పార్టీ ఎండి మహసూద్ ఖాన్, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

## కంది ప్రజల ఎంపిక ఎవరు?

**కంది మేజర్ న్యూస్.**



సంగారెడ్డికి కూతవేటు దూరంలో ఉన్న మేజర్ గ్రామపంచాయతీ కందిలో సర్పంచ్ ఎన్నిక వేడెక్కింది.ప్రజాప్రతినిధుల్లో అత్యంత కీలక స్థానంగా భావించే సర్పంచ్ పదవిపై గ్రామం అంతా చర్చలతో కిగిలిపోతోంది. గ్రామానికి ప్రథమ పౌరుడిగా గుర్తింపు పొందే ఈ పదవికి ఎవరు అర్హులు? ఎవరు ప్రజానుద్యోగిగా నిలుస్తారు? అన్నదానిపై ఆసక్తి తారాస్థాయికి చేరింది.ప్రజల్లోనే ఉండే వ్యక్తికే ఓటురోజూ ప్రజల్లో మమేకమై వారి సమస్యలు వినిపరిష్కారం దిశగా కృషి చేసే నాయకుడినే ప్రజలు సర్పంచ్‌గా ఎన్నుకుంటారు.గ్రామ పంచాయతీకి బలమైన శాసనబలం ఇస్తూ 73వ రాజ్యాంగ సవరణ సర్పంచ్‌కు స్పష్టమైన అధికారాలు అప్పగించింది. అదే సమయంలో గ్రామాభివృద్ధి బాధ్యత కూడా అతని భుజాలపైనే ఉంటుంది.గత సర్పంచులపై విమర్శలు కంది గ్రామాభివృద్ధి మందగడంపై ప్రజల్లో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి."అధికారాలు ఉన్నా అభివృద్ధి ఎందుకు జరగలేదు?""ప్రణాళికలు ఎందుకు అమలు కాలేదు?"అనే విమర్శలు గత సర్పంచుల పనితీరుపై నిలుస్తున్నాయి.ఇప్పుడు కంది ప్రజల్లో ఒకే ప్రశ్న ఈసారి గ్రామాన్ని ముందుకు నడిపించగల సర్పంచ్ ఎవరు? ఎవరు బాద్‌షా..? ఎవరు నిజంగా ప్రజల్లో తిరిగి, సమస్యలు తెలుసుకొని, గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తారు?కంది ప్రజలు ఎవరిపైన విశ్వాసం ఉంచుతాంఎవడే కంది బాద్ షాగా నిలుస్తాడో అన్న విషయాలపై సమాధానం రావడానికి ఇంకా కొంతకాలం వేచి చూడాల్సిందే.

## ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



భారత రాజ్యాంగ 76 వ దినోత్సవం పురస్కరించుకొని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్న ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ దేశం లోని ప్రతి పౌరునికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరాభం భారత రాజ్యాంగం ద్వారా కల్పించడం జరిగింది అని విధిగా ప్రతి ఒక్కరికి రాజ్యాంగ బద్ధ పాలన అందిచడానికి రాజ్యంగాము ద్వారా పదవులు పొందిన పాలకులు కృషి చేయాలని. రాజ్యాంగ ఫలాలు వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి అందించి రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాలని రాజ్యాంగ పరి రక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్ సభ్యులు డి సుమన్ తదితరులు పాల్గొన్నారు

## నేడు జిఎంఆర్ కాలనీలో మెగా వైద్య శిబిరం

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి శివారులో గల జిఎంఆర్ కాలనీలో నేడు ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, జిన్నారం మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగే శిబిరంలో కాజిపల్లి జిఎంఆర్ కాలనీలకు చెందిన పేదలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని దండే రమాకాంత్ కోరారు.

## 29న దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిది**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ వచ్చుడో నేను చచ్చుడో అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నవంబర్ 29, 2009 రోజున దీక్షలు చేపట్టి ఆయన ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి ఈ దీక్ష దివాస్ ప్రధాన ఘట్టం,కెసిఆర్ దీక్ష చేయడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది. ఆనాడు కెసిఆర్ ఆయన ప్రాణాలకు తెగించి తెలంగాణను సాధించారు ఆయన చేసిన ఉద్యమం ఈనాటి యువతకు స్ఫూర్తిదాయం కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు అధికార వాంఛతో యువతను తప్పుదోవ పట్టిస్తున్నారు.యువత మేలుకొని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ నాయకులను ఎదిరించి మనం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లేలాగా తెలియజేయాలని సంకల్పంతో నవంబర్ 29 రోజున సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన దీక్షా దివాస్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు యువకులు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో నిర్మించిన రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ డిసిఎమ్ఎస్ చైర్మన్ శివకుమార్ జిల్లా ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సొసైటీ కార్యవర్గాన్ని రద్దు చేయాలి..



నిజాంపేట మండల కేంద్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార పరిమితి సంఘంలో జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయడం లేదని సహకార శాఖ చట్టం ద్వారా చర్యలు తీసుకోవాలని నిజాంపేట సొసైటీ డైరెక్టర్లు మరియు రైతులు ఇన్చార్జ్ డిసిఓ శంకర్ ,కు బుధవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ఒక జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయకుండా కార్యవర్గం నిరంకుశంగా వ్యవహరిస్తుందని దీనివల్ల సొసైటీలో ఎంత లాభం ఎంత నష్టం ఉన్నది తెలియదు. వీరి చర్యల వల్ల ప్రస్తుతం సొసైటీ లావాదేవీలు దీర్ఘకాలిక బకాయిలుగా ఏర్పడంతో రైతుల తెలియకుండా వారి ఖాతాలలో ఎక్కువ లోన్ ఉన్నట్లుగా చూపించడంతో రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రైతులు నష్టపోయారు. కావున తక్షణమే స్పందించి కార్యవర్గాన్ని రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కొమ్మట సత్యనారాయణ విఠల్ సుధాకర్ స్వామి రాజాం బాగుల్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కంఠారెడ్డి



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట్ మండల్ నందిగామ గ్రామానికి చెందిన సంగు బాలరాజ్ మరణించిన విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి గారు వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగు స్వామి, మాజీ దేవాలయం కమిటీ డైరెక్టర్ బాజాతిర్మల్, గ్రామ అధ్యక్షుడు నాలం శ్రీనివాస్ గౌడ్, వడ్ల శ్రీనివాస్, ఆకుల రాములు, సంగు దుర్గయ్య, కొండల్ రెడ్డి, సంగు మల్లేశం, సంగు రవి, సంగు లక్ష్మీనారాయణ, గొల్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

కమీషనర్ ఐ. రాణి కుముదిని తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు, సూచనలు జారీచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, పోలింగ్గశ, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు టి-పోల్ వెబ్ సైట్ లో నవీకరించాలని తెలిపారు. టి-పోల్ వెబ్ సైట్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ క్రేంద్రాల జాబితా,డిజిటల్ వివరాలను టి పోల్ లో నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో లైట్, పవర్, ర్యాంప్, ఫర్నిచర్, భద్రతను చూసుకోవాలని, 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు మండల కేంద్రాలో ఉండాలని, ఓట్ల లెక్కింపు కొరకు స్ట్రాంగ్ రూంలను 3 రోజుల ముందుగా సిద్ధం చేసుకొని ఏర్పాట్లను పర్యవేక్షించుకోవాలని సూచించారు. నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పతీ ఒక్కరికి ఎన్నికల నియమ నిబంధనల పై అవగాహన ఉండాలన్నారుపోలింగ్ నుండి కౌంటింగ్ వరకు జరిగే ప్రతీ ప్రక్రియ పైన సమగ్ర అవగాహన కల్పించాలన్నారు ఎన్నికల నిర్వహణ లో విధులు నిర్వర్తించే ప్రతీ ఒక్క అధికారి తమ విధుల పట్ల జాగ్రత్త గా ఉండాలన్నారు ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లాలో పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు ఈ వీసీ లో జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ. ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, అడిషనల్ ఎస్పీ మహేందర్, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్..

**పెద్ద శంకరంపేట. మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను బుధవారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు.. నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని నామినేషన్ వేసే సమయంలో ముగ్గురు కి మాత్రమే లోపలికి అనుమతించాలని అధికారులకు సూచించారు.. ఎంపీడీవో షాకీర్ అలీ.. తాసిల్దార్ శ్రీనివాస్ ఇతర అధికారులకు సూచనలు సలహాలు చేశారు.. మెదక్ ఆర్ డి ఓ రమాదేవి సైతం పెద్ద శంకరంపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.. పెద్ద శంకరంపేటలో 27 గ్రామపంచాయతీలు ఉండగా ఏడు క్లస్టర్ గా ఏర్పాటుచేసి నామినేషన్లు స్వీకరించినట్లు వారు వివరించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాకీర్ అలీ తాసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ రమేష్.. రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.. ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్.. పెద్ద శంకరంపేటలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎన్నికల ఏర్పాట్లను మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ పరిశీలించారు.. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.. ఎన్నికల ఏర్పాట్ల గురించి తాసిల్దార్ ఎంపీడీవో లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఆయన వెంట పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు...

# రైతులకు రుణాలు అందించడంలో సహకరిస్తా.



**రామాయంపేట మేజర్ న్యూస్**

, రైతులకు కావాల్సిన సన్న,చిన్న కారు రుణాలను ఆలస్యం చేయకుండా అందించే ఏర్పాట్లు చేస్తానని రామాయంపేట సొసైటీ చైర్మన్ బాదే చంద్రం పేర్కొన్నారు. బుధవారం తిరిగి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు ఆయన్ని సన్మానించారు. అనంతరం సహకార సంఘ పరపతి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తనకు తిరిగి పదవి రావడం సంతోషంగా ఉందని తెలిపారు.ఇటీవల జిల్లాలోని సొసైటీల పదవీకాలం పొడగింపులో రామయంపేట పాలకవర్గాన్ని చేర్చలేదు. ఈ నేపథ్యంలో బాధే చంద్రం నేతృత్వంలో ఆరుగురు డైరెక్టర్లు హైకోర్టుకు వెళ్లగా తిరిగి ఆయన్ని నియమిస్తూ డిసిఓ ఉత్తర్వులు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల రుణాలపై తాను నిరంతరం శ్రమిస్తానన్నారు.ఇప్పటికే చాలావరకు రుణాలు అందించి రైతులను ప్రోత్సహించామన్నారు. ఇక మీదట కూడా తమ పాలకవర్గం రైతుల శ్రేయస్సు కోసమే పనిచేస్తుందని స్పష్టం చేశారు.

# 76వ రాజ్యాంగ పరిరక్షణ ప్రచార ఉద్యమం పౌరుల ప్రాథమిక విధి.

**రామాయంపేట మేజర్ న్యూస్**



ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949, నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా బుధవారం నాడు నిజాంపేట, కల్వకుంటలో దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆధారమైన రాజ్యాంగాన్ని ప్రతి భారత పౌరుడు గౌరవించి పరిరక్షించాలన్నారు.రాజ్యాంగాన్ని మనకు అందించిన మహానుభావులను, ముఖ్యంగా రాజ్యాంగ నిర్మాతగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని ఈ సందర్భంగా గౌరవంతో స్మరించుకోవాలన్నారు.ఆయన నాయకత్వంలో 2 సంవత్సరాల 11 నెలలు 18 రోజుల పాటు సాగిన కృషి ఫలితంగా ప్రపంచంలోనే అత్యుత్తమమైన, సమగ్రమైన రాజ్యాంగం మన దేశానికి సిద్ధమైందన్నారు. దేశ అభివృద్ధి కోసం చట్టాలను గౌరవించడం, ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడం, రాజ్యాంగంలోని విధులను ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుడి ధర్మమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్మాట సుధాకర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు టంకరి లక్ష్మణ్, మద్దిగుంట బాబు,డిబిఎఫ్ మండల అధ్యక్షులు బ్యాగరి చంద్రం, రాజు, సిద్ధ రాములు, బాల పోచయ్య, స్వామి, బాలరాజు, లచ్చయ్య, బాలమల్లు, ఎల్లయ్య, మైసయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవం సిబ్బంది సమక్షంలో గౌరవప్రదంగా చదివి వినిపించారు

**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్లో భారత రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని అన్ని అధికారి, సిబ్బంది సమక్షంలో రాజ్యాంగ పీఠికను గౌరవప్రదంగా చదివి వినిపించడం, రాజ్యాంగ విలువలను మరొక్కసారి స్మరించుకోవడం జరిగింది.తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి మాట్లాడుతూభారత రాజ్యాంగం దేశ సమగ్రత, ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వాతంత్ర్యం, న్యాయం వంటి మూల్యాలను కాపాడిన మహత్తర గ్రంథమని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి రాజ్యాంగం పట్ల నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.అలాగే, సిబ్బంది అందరూ కలిసి రాజ్యాంగ నిర్మాతల పట్ల నివాళులు అర్పించారు. ప్రజలకు సేవ చేసేటప్పుడు రాజ్యాంగ స్ఫూర్తి మార్గదర్శకంగా ఉండాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు